క్లుప్తంగా

బ్రాహ్మణ విద్యార్థులకు ప్రభుత్వం చేయూత

రంగారెడ్డినగర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణ పరిషత్ ద్వారా బ్రాహ్మణ విద్యార్థులకు చేయూతను అందిస్తోందని.. వాటిని సద్వినియోగం చేసుకోవాలని శ్రీగాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు శ్రీరంగం గోపీకృష్ణమాచార్యులు కోరారు. బ్రాహ్మణులకు అమలు పరుస్తున్న వివేకానంద విదేశీ విద్యా పథకం, ఔత్సాహిక పారిశ్రామికవేత్తల ఆర్థిక సహాయం పథకాల ద్వారా బ్రాహ్మణ విద్యార్థుల నుంచి ఈనెల 28 నుంచి ఆగస్టు 31వ తేది వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. brahminparishad.telangana.gov.in వెబ్‌సైట్‌లో ఔత్సాహికులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

విద్యుదాఘాతంతో పశువుల మృతి

దుండిగల్: దుండిగల్ రైతు పిట్ల శంకర్ ముదిరాజ్‌కు చెందిన పశువులు విద్యుఘాతానికి గురై మృతి చెందాయి. అందులో రెండు గేదెలు, ఒక ఆవు ఉన్నాయి. మున్సిపాలిటీ పరిధి దుండిగల్ తాండా–1 ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో గతంలో హెచ్‌ఎంటీ సొసైటీ పేరుతో వెంచర్ ఏర్పాటు చేశారు. అందులో ప్లాట్లుగా విభజించి రోడ్లు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు. చుట్టు పక్కన ఉండే రైతులు మేత కోసం గేదెలను ఇక్కడికి తీసుకువస్తుంటారు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం మూడు గేదెలు మేత మేస్తుండగా విద్యుత్ స్తంభం నుంచి తెగిపడిన వైర్లకు తగిలి మృత్యువాత పడ్డాయి. విషయం తెలుసుకున్న విద్యుత్ అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపి వేశారు. వెంచర్ నిర్వాహకులు నిర్లక్ష్యమా.. లేక విద్యుత్ అధికారుల తప్పిదమా అనేది తేలాల్సి ఉంది.

సహాయక చర్యల్లో కార్యకర్తలు పాలుపంచుకోవాలి

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్




కుత్బుల్లాపూర్: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నేత కూన శ్రీశైలంగౌడ్ కోరారు. గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయ్యే అవకాశం ఉందన్నారు. అదే విధంగా ఈదురు గాలులతో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగే ప్రమాదం ఉందన్నారు. శిథిలావస్థలో ఉన్న గృహాలలో ఉంటున్న వారు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాలకు దూరంగా ఉంటూ జాగ్రత్తలు పాటించాలన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న తనకు వెంటనే సంప్రదించాలన్నారు. 24గంటలు తాను ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. బీజేపీ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సహాయక చర్యల్లో పాలుపంచుకోవాలని సూచించారు.

బిల్డర్ డబ్బులు ఇవ్వడం లేదని మేస్త్రీ ఆత్మహత్య

జగద్గిరిగుట్ట: బిల్డర్ డబ్బులు ఇవ్వడంలో మొండిగా వ్యవహరించడంతో ఓ మేస్త్రీ ఆత్మహత్య చేసుకున్న సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్ కర్నూల్, కొల్లాపూర్‌కు చెందిన ఒర్సు శివకుమార్ (40) గత 6 నెలల నుంచి గాజులరామారం, మహదేవ్‌పురంలోని కమలమ్మనగర్‌లో అశోక్‌రెడ్డి అనే బిల్డర్ దగ్గర మేస్త్రీగా పనిచేస్తున్నాడు. కాగా శివకుమార్‌కు డబ్బులు ఇవ్వడంలో బిల్డర్ అశోక్‌రెడ్డి మొండిగా వ్యవహరించడం, వారం వారం లేబర్‌లకు ఇచ్చే పేమెంట్‌లు వేరే బంధువుల దగ్గర అప్పుగా తెచ్చి శివకుమార్ కొన్ని రోజులు గడిపాడు.

◆ ఇలా డబ్బులు అడిగినప్పుడల్లా ఇదిగో అదిగో అని బిల్డర్ టైం పాస్ చేస్తూ వస్తున్నాడు. ఈ విషయం తన భార్య భాగ్యలక్ష్మికి, బంధువులకు పలుమార్లు చెప్పాడు. కాగా అప్పు ఇచ్చిన వారు ఒత్తిడి చేయడంతో చేసేదేమీ లేక గురువారం తెల్లవారిజామున పనిచేస్తున్న బిల్డింగ్‌లోనే 4వ అంతస్తులో కొబ్బరి తాడుతో సెంట్రింగ్ రాడ్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. శివకుమార్‌కు ఇద్దరు ఆడపిల్లలు, ఓ అబ్బాయి ఉన్నాడు. బిల్డర్ మొండిగా వ్యవహరించడంతోనే తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని శివకుమార్ భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఎమ్మెల్యేను కలిసిన అధికారులు



కుత్బుల్లాపూర్: నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన నాగమణి, గాజులరామారం సర్కిల్ ఉపకమిషనర్ మల్లారెడ్డి, కూకట్‌పల్లి ఏసీపీ శివభాస్కర్ పేట్‌బషీరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను మార్యదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరదనీరు చేరిన ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించాలన్నారు. పురాతన భవనాలను గుర్తించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు.



అలుగు పారుతున్న గాజులరామారంలోని చింతల్ చెరువు

వర్ష బీభత్సం



నిండు కుండలా మారిన ఫాక్స్ సాగర్

కుత్బుల్లాపూర్: ఎడతెరిపి లేకుండా గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు పలు కాలనీలు, బస్తీలు అతలాకుతలమయ్యాయి. గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కురిసిన వర్షానికి పలు లోతట్టు ప్రాంతాల్లో వదరనీరు చేరింది. అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయా ప్రాంతాల్లో పర్యటించి సహాయక చర్యలను పర్యవేక్షించారు.

◆ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మమత పలు ప్రాంతాల్లో అధికారులతో కలిసి పర్యటించారు. గాజులరామారం, కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించిన ఆమె నాలాల్లో వర్షపు నీరు సాఫీగా వెళ్తుందా లేదా అన్న విషయంపై ఆరా తీశారు. ఆమె వెంట ఎస్‌ఛి చిన్నారెడ్డి, జంట సర్కిళ్ల అధికారులు పాల్గొన్నారు.

◆ జీడిమెట్ల డివిజన్ పరిధిలోని వైష్ణవి ఎన్‌క్లేవ్ కాలనీలో ప్రధాన రోడ్డు మొత్తం వర్షపు నీరుతో నిండిపోవడం మూలంగా రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ప్రధాన రోడ్డుపై డ్రైనేజీ వేసే సమయంలో ఎత్తుగా వేయడం మూలంగా వర్షపు నీరు సాఫీగా వెళ్లకుండా కాలనీలోనే ఉండిపోతుంది. దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

◆ శ్రీనివాస్ నగర్ తదితర ప్రాంతాల్లో పలు ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరడంతో విషయం తెలుసుకున్న మేడ్చల్ జిల్లా బీజేపీ కార్యదర్శి చెరుకుపల్లి భరతసింహారెడ్డి అక్కడ పర్యటించి స్థానికులకు ధైర్యం చెప్పారు. అధికారులతో మాట్లాడారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని కోరారు.

◆ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మేడ్చల్ డీసీపీ జోన్, సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో లోతట్టు ప్రాంతాలను డీసీపీ శబరిష్, సీఐ వెంకటేశ్వరరావు సందర్శించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఇబ్బందులు లేకుండా చూడాలని పోలీస్ సిబ్బందికి డీసీపీ సూచించారు.



వైష్ణవి ఎన్‌క్లేవ్‌లో నిలిచిన వాన నీటిలో చిన్నారుల కేరింతలు



వరదలోనూ తాగునీటి కష్టాలు



గాజులరామారం ఓక్షిత్ ఎన్‌క్లేవ్‌లో ఆగని వరద



ఇళ్ల ముందు చేరిన వర్షపు నీరు



వీధిలో చెరువును తలపించేలా..

వర్షపు నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలి..

దుండిగల్: వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీలకు త్వరతగతిన మరమ్మతులు చేపట్టాలని దుండిగల్ మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణరావు అన్నారు. మల్లంపేటలోని కేవీఆర్ వ్యాలీలో కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణతో కలిసి గురువారం పర్యటించారు. రోడ్లపై నిలుస్తున్న వర్షపు నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరికైనా సహాయం కావాలంటే కాల్ సెంటర్‌కు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజినీర్ ప్రవీణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



నీటిని తొలగించాలని ఆదేశిస్తున్న కమిషనర్ సత్యనారాయణ, కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ

24/7 పోలీసులు అందుబాటులో ఉంటారు..

జీడిమెట్ల: ప్రజలు అవసరం ఉంటేనే ఇళ్ల నుంచి బయటకు రావాలని పోలీసులు సూచిస్తున్నారు. ప్రజలకు అవసరమైనపుడు 24గంటలు పోలీసులు అందుబాటులో ఉంటారని బాలానగర్ డీసీపీ టి.శ్రీనివాసరావు అన్నారు. ఏసీపీ గంగారాం, జీడిమెట్ల సీఐ పవన్, ట్రాఫిక్ సీఐ వెంకటరెడ్డి, ఎస్సై హరీష్‌లతో కలిసి గురువారం ఆయన బాలాజీ ఎన్‌క్లేవ్, ఓక్షిత్ ఎన్‌క్లేవ్‌లలో పర్యటించిన పరిస్థితిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రజలతో పోలీసులు మాట్లాడుతూ పోలీసులతో పాటు ఎస్‌సిఎస్‌సి (సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్) సభ్యులను ముంపు కాలనీల్లో ఉంచారు.



బాలజీలే అవుట్‌లో పరిస్థితి పర్యవేక్షిస్తున్న డీసీపీ శ్రీనివాసరావు, ఏసీపీ గంగారాం






కొంపల్లిలోని ఉమామహేశ్వర కాలనీలో మోకాలి లోతు వరకు చేరిన వరద నీరు



కొంపల్లి నుంచి దూలపల్లికి వెళ్లే రహదారిని బారీ కేడ్లతో మూసేసిన దృశ్యం

దుండిగల్‌లో గడప దాటని పరిస్థితి..

దుండిగల్: అడుగు వేసి గడప దాటని పరిస్థితి.. ఎక్కడ గోతులు ఉన్నాయో... ఎక్కడ విష సర్పాలు ఉన్నాయో తెలియదు. నిత్యవసరాల కోసం ఇంట్లో నుంచి కదలడానికి వీల్లేదు. అతి కష్టం మీద మగవారు మాత్రమే బయటకు వెళ్లి వస్తున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు దుండిగల్‌లోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. డి.పోచంపల్లి సాయిపూజ కాలనీలోని కొన్ని వీధులు నీట మునిగాయి. ఇళ్ల ముందు వర్షపు నీరుతో పాటు మురుగు నీరు చేరింది. నీటిని తొలగించాలని మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.



ఇలా ఉంటే నడిచేదెలా..



బస్తీ దావాఖానా ముందు చెరువులా..

నేలకొరిగిన చెట్టును తొలగించాలి...

దుండిగల్: దుండిగల్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి గాంధీ విగ్రహం వరకు సీసీరోడ్డును ఏర్పాటు చేయాలని మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు, దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేశ్ అన్నారు. తరుచూ విద్యుత్ కోతలు, వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి సమయాల్లో ప్రమాదాల బారిన పడుతున్నారని దుండిగల్ కమిషనర్ సత్యనారాయణ, విద్యుత్‌శాఖ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అదే విధంగా గాలివానకు రోడ్డుకు అడ్డంగా నేలకొరిగిన చెట్లను వెంటనే తొలగించాలని కోరారు.



దుండిగల్ వార్డులో నేలకొరిగిన చెట్టు

ఎక్కడ గుంత ఉందో...

రంగారెడ్డినగర్: కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి మల్లికార్జుననగర్‌లోని సిద్ధార్థ స్కూల్ గల్లీ రోడ్డు ఎంట్రన్స్‌లో ఇటీవల కురుస్తున్న వర్షాలకు గుంత ఏర్పడి అందులో వరదనీరు వచ్చి చేరింది. దీంతో సమీప ఇళ్ల వాసులతో పాటు పాఠశాలకు తమ పిల్లలను తీసుకువచ్చే తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారీ వర్షాలు కురిసే సమయంలో గుంత వరదనీటిలో కలిసి పోవడంతో ఇది గమనించక పలువురు వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు గుంతను పూడ్చి వర్షపునీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



మల్లికార్జుననగర్‌లోని సిద్ధార్థ స్కూల్ గల్లీ రోడ్డు వద్ద నిలిచిన వరదనీరు

కూలిన రేకుల ఇల్లు

చింతల్: గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి చింతల్ డివిజన్ పరిధి భగత్ సింగ్‌నగర్‌లోని కామ్రేడ్ గుడిసెల వెంకటస్వామి రేకుల ఇల్లు గురువారం కూలిపోయింది. గురువారం ఉదయం 5గంటల సమయంలో రేకులు ఒక్కసారిగా విరిగి పడ్డాయి. ఈ ఘటనలో ఇంట్లోని వారికి ఎటువంటి ప్రమాదం జరగకుండా సురక్షితంగా బయట పడ్డారు. పురాతన రేకులు కావడంతో కూలిపోయాయని బాధితులు పేర్కొన్నారు.

రూ.20వేల ఆర్థికసాయం..

విషయం తెలుసుకున్న భగత్‌సింగ్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీనాథరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ లక్ష్మారెడ్డిలు ఘటనా స్థలానికి చేరుకని ప్రమాదం జరిగిన తీరుపై ఆరా తీశారు. ఎమ్మెల్యే వివేకానందకు ఫోన్‌లో దుర్ఘటనను వివరించగా స్పందించిన ఆయన రూ.20వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. సదరు మొత్తాన్ని లక్ష్మారెడ్డి, శ్రీనాథరావులు ఇల్లు కూలిన బాధితుడు వెంకటస్వామికి అందజేశారు.



భగత్‌సింగ్‌నగర్‌లో వర్షం ధాటికి కూలిన రేకుల ఇల్లు



నాలాలో ప్రవహిస్తున్న వరదనీటిని పరిశీలిస్తున్న కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మమత



లోతట్టు ప్రాంతాల్లో పర్యటిస్తున్న మేడ్చల్ డీసీపీ శబరీష్, సీఐ వెంకటేశ్వరరావు



ఎంఎన్‌రెడ్డినగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న జిల్లా బీజేపీ కార్యదర్శి భరతసింహారెడ్డి



ఉమామహేశ్వర కాలనీలో పర్యటిస్తున్న కొంపల్లి మున్సిపల్ చైర్మన్ శ్రీశైలంయాదవ్

ఓ బిల్డర్ బరితెగింపుతో కూలిన పేదల ఇళ్లు

కుత్బుల్లాపూర్: ఓ బిల్డర్ బరి తెగింపుతో పేదల ఇళ్లు కూలాయి.. జీడిమెట్ల డివిజన్ పరిధి అంగిపేట్‌లో ఓ ప్రైవేట్ కన్‌స్ట్రక్షన్ సంస్థ ఆధ్వర్యంలో బహుళ అంతస్తుల నిర్మాణం చేపడుతున్నారు. అయితే వర్షాకాలంలో సెల్లార్ తవ్వకాలు చేపట్టరాదన్న జీహెచ్‌ఎంసీ నిబంధనలను ఆ సంస్థ యాజమాన్యం తుంగలో తొక్కింది. పేట్‌బషీరాబాద్‌లో పేదల ఇళ్లకు ఆనుకుని భారీ సెల్లార్ కోసం భారీ గుంతను తీశారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు సెల్లార్‌లో వర్షపునీరు చేరింది. దీంతో నిర్మాణం చేపడుతున్న ప్రాంతానికి ఆనుకుని ఉన్న పేద ప్రజలు ఇళ్లు గురువారం కూలిపోయాయి. మరో నాలుగు అపార్ట్‌మెంట్‌లు కూలడానికి సిద్ధంగా ఉన్నాయి.

◆ జీడిమెట్ల గ్రామంలోని గాంధీ విగ్రహం ఎదుటే బహుళ అంతస్తుల నిర్మాణానికి సెల్లార్ గుంత తవ్వినా జీహెచ్‌ఎంసీ అధికారులకు కనబడక పోవడం శోచనీయం. ఇళ్లు కూలిపోయిన ఘటనపై సమాచారం అందుకున్న జీహెచ్‌ఎంసీ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని నిర్మాణ పనులను నిలిపి వేశారు. సదరు కన్‌స్ట్రక్షన్స్ యాజమాన్యంపై పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. చుట్టుపక్కల అపార్ట్‌మెంట్ వాసులు ఎప్పుడు ప్రమాదం పొంచి వస్తుందోనని బిక్కుబిక్కుంటూ గడుపుతున్నారు. ఈ విషయమై స్థానిక కార్పొరేటర్ తారా చంద్రారెడ్డి, బీజేపీ జిల్లా కార్యదర్శి భరతసింహారెడ్డిలు ఆరా తీశారు. ఇళ్లు కూలడానికి కారణమైన బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు.



సెల్లార్ గుంతను తవ్వడంతో దాని పక్కనే ఉన్న ఇళ్లు కూలిన దృశ్యం

తాండాల్లో బీజేపీ నాయకులను తిరగనివ్వం

కౌన్సిలర్ శంకర్‌నాయక్

దుండిగల్: తెలంగాణ రాష్ట్రాన్ని మరో మణిపూర్ చేసే విధంగా బీజేపీ కుట్రలు చేస్తోందని బీఆర్‌ఎస్ నేత, కౌన్సిలర్ కె.శంకర్ నాయక్ ఆరోపించారు. ఆదిలాబాద్ ఎంపీ సోయం బాబురావు బంజారా, లంబాడి బిడ్డలను గిరిజన జాబితా నుంచి తొలగించాలని ప్రధాని మోదీకి లేఖ రాయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. గిరిజనుల మధ్య చిచ్చు పెట్టి మరోసారి రాజకీయంగా ప్రయోజనాలు పొందాలని బీజేపీ నాయకులు చూస్తున్నారని ఆరోపించారు. బీజేపీ నాయకులను తాండాల్లో తిరగనివ్వమని అన్నారు. ఈ విషయంపై రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వెంటనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో లక్షలాది లంబాడీలతో బీజేపీ రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడిస్తామని శంకర్‌నాయక్ హెచ్చరించారు.

ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి





కుత్బుల్లాపూర్: వర్షం వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ శంభీపూర్ రాజు అధికారులను ఆదేశించారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని పలు ప్రాంతాల ప్రజలు ఎమ్మెల్సీని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారి ప్రాంతాల్లోని సమస్యలను ఆయనకు తెలియజేశారు. వెంటనే అధికారులతో ఫోన్లో మాట్లాడి చర్యలు చేపట్టాలని కోరారు. మల్లంపేట్ సీనియర్ బీఆర్‌ఎస్ నాయకులు శామీర్‌పేట్ హన్మంతరావు తన పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్సీ రాజు, రామగుండం ఎమ్మెల్యే చందర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఎంబరి ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన కూకట్‌పల్లి ఏసీపీ..

కూకట్‌పల్లి ఏసీపీగా బాధ్యతలు తీసుకున్న శివభాస్కర్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.